# నేవీ రాడార్‌పై మళ్లీ కదలిక

- వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ ఏర్పాటుకు సన్నాహాలు
- నాలుగేండ్ల క్రితమే ఏర్పాటుకు కేసీఆర్ సర్కార్ కృషి
- కేంద్ర ప్రభుత్వం తీరుతో ఆగిపోయిన ఒప్పంద ప్రక్రియ
- ప్రస్తుత ప్రభుత్వ సానుకూలతతో మళ్లీ కసరత్తు షురూ..
- దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌ను సందర్శించిన కలెక్టర్
- ఒప్పందం పూర్తైతే నేవీ ఆధీనంలోకి 2,700 ఎకరాలు
- రూ.1,900 కోట్లతో నేవీ రాడార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు


దామగుండం రిజర్వ్ ఫారెస్టులో అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): ప్రతిష్ఠాత్మక నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటుపై మళ్లీ కదలిక వచ్చింది. ఇందుకోసం ప్రభుత్వం సాను కూలత వ్యక్తం చేయడంతో ఏర్పాటు దిశగా అడు గులు పడుతున్నాయి. ఇటీవల జిల్లా అధికారుల తో నిర్వహించిన సమావేశంలో చర్చించిన జిల్లా ప్రజాప్రతినిధులు, నేవీ రాడార్ ఏర్పాటుకు సం బంధించి స్థానికుల అభిప్రాయంతోపాటు పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. దీంతో శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డి దామగుండం రిజర్వ్ ఫారెస్టును సందర్శించి, అనంతరం స్థాని కులతో చర్చించారు. జిల్లాలోని దామగుండంలో మెగా ప్రాజెక్టు అయిన నేవీ రాడార్ ఏర్పాటు చేయాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో పాటు మిగతా ఎమ్మెల్యేలు కూడా పట్టుబడుతు న్నట్లు తెలిసింది. నాలుగేండ్ల క్రితమే నేవీ రాడార్ ఏర్పాటుకు సంబంధించి ఒప్పందం పూర్తయ్యే దశకు ప్రక్రియ వెళ్లినప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆధీ నంలోని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేం దుకు కేంద్రం నిరాకరించింది. దీంతో గత ప్రభు త్వం నేవీ రాడార్ అంశాన్ని పక్కన బెట్టింది. ప్ర స్తుత ప్రభుత్వం నేవీ రాడార్ ఏర్పాటుకు సాను కూలంగా ఉండడంతో ఆ దిశగా జిల్లా అధికార యంత్రాంగం ప్రక్రియను వేగవంతం చేసింది.

మరోవైపు దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో నేవీ రాడార్ ఏర్పాటు చేయవద్దని స్థానికులు కొందరు కోర్టుకు కూడా వెళ్లారు. నేవీ రాడార్ ఏర్పాటు వి షయంలో స్థానికుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసి ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేసేలా అడుగులు పడుతున్నాయి.

**రూ.1,900 కోట్లతో భారీ ప్రాజెక్టు**

కేంద్ర ప్రభుత్వం రూ.1,900 కోట్లతో పూడూర్ మండలం దామగుండంలోని రిజర్వు ఫారెస్ట్‌లో ఇండియన్ నేవీ రాడార్ వ్యవస్థను 2,700 ఎక రాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. 2011-12 సంవత్సరంలో ప్రాజెక్టు ప్రక్రియ ప్రారంభం కాగా 2014లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఓ అంచనాకు వచ్చాయి. అలాగే నేవీ రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అటవీ శాఖకు నాలుగేండ్ల క్రితమే రూ.133 కోట్లు అంద జేసింది. హైదరాబాద్ నుంచి 60 కిలోమీటర్ల దూరం, సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తై న ప్రాంతం కావడంతో దామగుండం రిజర్వు ఫారెస్ట్‌లోని భూములను నేవీ రాడార్ ఏర్పాటు కు గుర్తించారు. రిజర్వు ఫారెస్ట్‌కు సంబంధించిన భూముల్లో పురాతన రామలింగేశ్వర ఆలయం ఉండడంతో ప్రారంభంలో కొన్ని అడ్డంకులు ఏ ర్పడ్డాయి. పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేస్తా మని, మరో ఆలయాన్ని పూడూర్ గ్రామ సమీ పంలో నిర్మించేందుకు నేవీ అధికారులు అంగీక రించడంతో పాటు స్థానిక ప్రజలు సమ్మతించిన ప్పటికీ తదనంతరం నేవీ రాడార్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కోర్టుకెళ్లిన విషయం తెలిసిందే. నేవీ ఒప్పందానికి సంబంధించి గ్రామ పంచాయతీ తీర్మానం కూడా అప్పట్లోనే పూర్తి చేశారు. అలాగే నేవీ రాడార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా యంత్రాంగం ఇప్పటికే స్థానిక ప్రజల నుంచి అభి ప్రాయ సేకరణ ప్రక్రియను సైతం పూర్తి చేసింది.

**పలు శాఖల నుంచి గ్రీన్‌సిగ్నల్**

దామగుండం రిజర్వు ఫారెస్ట్‌లో 29 ఎకరాల్లో విస్తరించి ఉన్న పురాతన రామలింగేశ్వర స్వామి ఆలయం కూడా నేవీ ఆధీనంలోకి వెళ్లనున్నది. భద్రత పరిస్థితుల దృష్ట్యా భక్తుల సందర్శనార్థం దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పోలిన మరో ఆలయాన్ని, కల్యాణ మండపాన్ని పూడూర్ గ్రామ సమీపంలో ఐదెకరాల్లో నిర్మిం చేందుకు నేవీ అధికారులు గతంలోనే ఒప్పుకున్నా రు. నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటుకు కేటాయిం చిన భూముల్లో 100 ఎకరాల్లో అధికారులకు సంబంధించి క్వార్టర్స్, కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. రూ.1,900 కోట్లతో ఏర్పాటు చేయనున్న నేవీ రాడార్ కేంద్రానికి సంబంధించి ఇప్పటికే పర్యావరణం, కాలుష్యం, అటవీ శాఖ, దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖల నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో నేవీ రాడార్ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకెళ్తాం**



దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో నేవీ రాడార్ ఏర్పా టుకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందు కెళ్తాం. సీసీఎల్‌ఏ నుంచి అడిగిన సమాచార నిమిత్తం దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాన్ని సందర్శించాం. నేవీ రాడార్ ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసు కుంటే, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతాం.

- నారాయణ రెడ్డి, కలెక్టర్, వికారాబాద్ జిల్లా

**దామగుండం అటవీ ప్రాంతమే అనుకూలం**

దామగుండం రిజర్వు ఫారెస్ట్ సముద్ర మట్టా నికి సరిగ్గా 360 అడుగుల ఎత్తులో ఉండడం తో నేవీ రాడార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని అధికారులు ఈ ప్రాంతాన్ని ఎం పిక చేశారు. ఎత్తైన ప్రదేశం కావడంతో సము ద్ర మార్గాన్ని క్షుణ్ణంగా వీక్షించేందుకు సులు వుగా ఉండనున్నది. సముద్ర మార్గం ద్వారా దేశంలోకి రహస్యంగా వచ్చే చొరబాటుదారు లను రాడార్ వ్యవస్థ ద్వారా పసిగట్టనున్నారు. దా మగుండం అటవీ ప్రాంతం పూర్తి అనుకూ లంగా ఉండడంతో అధికారులు ఈ భూముల ను ఎంపిక చేశారు. వెనుకబడిన జిల్లా అయిన వికారాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నేవీ రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ వ్యవస్థ ఏర్పాటుతో సమీపంలోని గ్రామాల దశ-దిశ పూర్తిగా మారనున్నది. నేవీకి చెందిన అధికారుల నివాసం నిమిత్తం 100 ఎ కరాల్లో క్వార్టర్స్‌తోపాటు వారి పిల్లల చదువు నిమిత్తం కేంద్రీయ విద్యాలయాన్ని సైతం ని ర్మించనున్నారు. సమీప గ్రామాల ప్రజలకు ఉపాధి లభించడంతోపాటు సంబం ధిత గ్రామాలు అభివృద్ధి చెందనున్నాయి. నేవీ రాడార్ కేంద్రానికి వెళ్లాలంటే పూడూర్ మండల కేంద్రం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. దీంతో సంబంధిత గ్రామంలో రోడ్లతోపాటు ఇతర అభివృద్ధి జరుగనున్నది. నిత్యావసర వస్తువులు, సరుకులు అవసరం.. అలాగే కూరగాయలను పండించే రైతులు సైతం పట్టణ ప్రాంతానికి వెళ్లి విక్రయించాల్సిన అవ సరం లేకుండా స్థానికంగానే విక్రయించి లా భాలను ఆర్జించే పరిస్థితి త్వరలో స్థానిక రైతు లకు రానున్నది.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్, డిసెంబర్ 23 : దివ్యాంగులమని మానసికంగా కుంగిపోకుండా అందరితో సమా నంగా సమాజంలో పోటీపడుతూ అన్ని రంగాల్లో రాణించాలని పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రా మ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్య క్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి లలితాకు మారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసిన కా ర్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగవైకల్యంతో కుమిలిపోకుం డా మీలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రగ తి పథంలో ముందుకు సాగాలన్నారు. అర్హులైన దివ్యాంగులందరికీ సదరం క్యాంపుల ద్వారా సులువుగా సర్టిఫికెట్లు అందేలా చూస్తామన్నారు. ప్రస్తుత సమస్యలపై వినతిపత్రం అందజేస్తే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చే స్తామన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అనంత రం అర్హులైన లబ్ధిదారులకు ల్యాప్‌టాప్‌లు, ట్రై సై కిళ్లను అందజేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పో టీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రమేశ్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, అదన పు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ఎంపీ పీ చంద్రకళ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

- చెంచుల జీవనోపాధి కోసం మెరుగైన వసతులు కల్పించాలి
- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23 : చెంచుల జీవ నోపాధి కోసం మెరుగైన వసతుల కల్పనకు ప్ర ణాళిక సిద్ధం చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి జనజాతి ఆదివా సి న్యాయ మహ అభియాన్ (పీఎం జన్‌మన్) పథకం ద్వారా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో నివాసముంటున్న చెంచుల జీవన స్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను అందజేయాలని సూచిం చారు. పీవీటీజీల కుటుంబాలు, ఆవాసాలు, రహదారులు, టెలివిజన్ కమ్యూనికేషన్లు, విద్యు త్, సురక్షిత గృహాలు తదితర ప్రాథమిక సౌకర్యా లతో అనుసంధానించే ప్రణాళిక రూ పొందించా లన్నారు. చెంచులకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషకాల మెరు గైన లభ్యత సహ సుస్థిర జీవనోపాధి అవకాశా లను కల్పించేందుకు అధికారులు కృషి చేయాల న్నారు. గ్రామసభలు నిర్వహించి ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కనెక్టి విటీ, విద్యుత్ సరఫరా, తాగునీరు, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠ శాల, నైపుణ్యం, సంస్కృతి కేంద్రం, వన్‌దన్ వికాస్ కేంద్రం అంశాలపై సమగ్ర సర్వే చేపట్టి ని వేదిక ఇవ్వాలన్నారు. పీఎంజేఏవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూ లన వందశాతం రోగనిరోధక టీకాలు, పీఎం సు రక్షిత మాతృత్వ యోజన, పీఎం మాతృ వందన యోజన, పీఎం పోషన్, పీఎం జన్‌ధన్ యోజన తదితరాలన్నీ సంతృప్తిస్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి రామేశ్వరీ దేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభా కర్, ఆమనగల్లు, కడ్తాల్ మండలాల ఎంపీడీ ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి


శనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

వికారాబాద్, డిసెంబర్ 23 : రైతులు పంటలు పండించే సమయంలో తప్ప నిసరిగా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాల ని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. శనివారం వికారాబాద్ మండలం లోని వివిధ గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాసం గిలో విత్తిన శనగ పంటకు 35-40 రోజులు, 55-65 రోజులకు తేలికపాటి నీటి తడి ఉంటే దిగుబడులు పెరుగుతాయన్నారు. భూమిలో తేమ తగ్గితే రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. శనగలో పోగా కు లద్దె పురుగు ఆశించినట్లు గమనించామన్నారు. నివారణకు 1.5 గ్రా ములు ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ మోనోక్రోటోఫాస్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్త రణ అధికారి అనిల్ కుమార్, నారాయణపూర్, కొత్తగాడి, ఆలంపల్లి గ్రామా ల రైతులు పాల్గొన్నారు.